01ATP21F_01ATP21F.qxd 21-08-2024 PM 10:59 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

గురువారం 22 ఆగష్టు 2024 పేజీలు : 04

# అమ్మో...దాడిపత్రి..!

- వరుస ఘటనలతో పోలీసుల బేంబేలు
- సబ్‌డివిజన్‌లో విధులంటేనే భయం
- నిత్యం ఘర్షణలతో కంటిమీద కరవైన కునుకు



ఇలాంటి దాడులు ఇక్కడ నిత్యకృత్యం



పోలీసుల భారీ మోహరింపు ఇక్కడ సాధారణమే



గృహ దహనాలకు సాక్ష్యాలు



ఇలాంటి అల్లరిమూకల అలజడులు కూడా మామూలే

**తాడిపత్రి, ఆగస్టు 21, ప్రభాతవార్త**

ప్రతి క్షణం ఏదో ఒక సంఘటన. ఓ పక్క ఉన్నతాధికారుల ఆదేశాలు, మరో పక్క రాజకీయ ఒత్తిళ్లు. వీటికి తోడు తడిసి మోపెడవుతున్న ఖర్చులు. మొత్తానికి పోలీసులు కత్తి మీద సాములా విధులు నిర్వహించాల్సి వస్తోంది. దీంతో పోలీసులు పడుతున్న మానసిక క్షోభ అంతా ఇంతా కాదు. అనంతపురం జిల్లా తాడిపత్రి పోలీసు సబ్ డివిజన్ అంటేనే హడలెత్తేంత. కంటి మీద కునుకు లేనంత ఒత్తిడిలో ఇక్కడి సిబ్బంది విధులు నిర్వహించాల్సిన పరిస్థితి. ఇక్కడ జరుగుతున్న వరుస సంఘటనల తీవ్రతను తగ్గించే ప్రయత్నం చేస్తూనే మరో పక్క శాంతి భద్రతలను పర్యవేక్షిస్తూ పోలీసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. జిల్లా స్థాయి అధికారులే గాక జోనల్ స్థాయి పోలీసు అధికారులు కూడా ఇక్కడ మకాం వేసి శాంతి భద్రతలను పర్యవేక్షించాల్సిన పరిస్థితి ఏర్పడుతోందంటే ఈ సబ్ డివిజన్ ఎంత సమస్యాత్మకమైనదో అర్థమవుతోంది.

**ఃవరుస ఘటనలతో సంచలనం**

తాడిపత్రి సబ్ డివిజన్ అంటేనే అత్యంత సమస్యాత్మక మైనది. ఇక్కడ ఏ సంఘటన జరిగినా సంచలనమే. అది రాజకీయ ఘర్షణ అయినా, ఆదిపత్య పోరైనా, అసాంఘిక సంఘటనలైనా ఏవైనా సరే. ఇక్కడ జరిగే ప్రతి సంఘటనా అత్యంత సున్నితమైనదే. ఈ సంఘటనలన్నీ ఆదిపత్యం కోసం నాయకులు పడుతున్న ఆరాటంలో భాగమేనని చెప్పవచ్చు. పెద్దపొలమడలో ప్రబోధానంద ఆశ్రమ ఘటన, 2024 ఎన్నికలనంతర ఘటనలు, మంగళ వారం చోటు చేసుకున్న ఘర్షణలతో తీవ్ర ఉద్రికత్తలు నెలకొన్నాయి. దాడులు, ప్రతిదాడులతో తాడిపత్రి సబ్‌డివిజన్ ఎప్పుడూ సమస్యాత్మకంగా, సంచలనాత్మకంగా మారుతోంది. వందలాది మందిపై నేరస్తులుగా ముద్రపడుతుండటంతో నేరచరిత కలిగిన వ్యక్తుల సంఖ్య నానాటికీ పెరిగిపోతోంది. ఇలాంటి వరుస దాడులతో వందలాది మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేయాల్సి వస్తోంది. ఇలా ప్రతి సంఘటన రాజకీయ రంగు పులుము కోవడంతో పోలీసులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. వీటికి తోడు ఉన్నతాధికారుల హెచ్చరికలు, రాజకీయ ఒత్తిళ్లతో ఇక్కడి పోలీసులు తీవ్ర మానసిక క్షోభను అనుభించాల్సి వస్తోంది. తాడిపత్రి సబ్ డివిజన్‌లో శాంతియుత వాతావరణం నెలకొల్పడం సాధ్యమేనా అంటూ జిల్లా వ్యాప్తంగా చర్చ నడుస్తోంది.

**ఆధిపత్య పోరుతోనే అశాంతి**

సాధారణంగా ఏ నియోజకవర్గంలోనైనా ఎన్నికల సందర్భంలో ఉన్నంత రాజకీయ వేడి, ఘర్షణ వాతావరణం తదనంతరం ఆ స్థాయిలో ఉండదు. కానీ ఇక్కడ ఐదేళ్ల పొడవునా ఆదిపత్య పోరు కొనసాగుతూనే ఉంటుంది. తాడిపత్రి పట్టణమంటే నిత్య సంఘర్షణలకు వేదిక అని చెప్పవచ్చు. అప్పటికీ, ఇప్పటికీ ఎప్పటికైనా మట్కా, పేకాట వంటి జూదాలకు తాడిపత్రి పెట్టింది పేరు. అక్రమ ఇసుక అదనపు సంపాదనకు మరో మార్గమని చెప్పవచ్చు. వీటికి తోడు నిత్యం దాడులు, ప్రతిదాడులు ఉండనే ఉన్నాయి. వీటన్నింటి సమాహారంతో అసాంఘిక శక్తులకు కూడా ఇక్కడ కొదవలేదనే పేర్కొనవచ్చు. దీంతో తాడిపత్రి సబ్ డివిజన్‌లో నేరశాతం కూడా ఎక్కువే. ఆదిపత్య పోరనేది ఇక్కడ నిత్యం రగులుతున్న అగ్నిహోత్రం కావడంతో అశాంతి కూడా అంతే స్థాయిలో తన ప్రతాపం చూపుతోంది. వీటన్నింటికీ అడ్డుకట్ట పడాలంటే రాజకీయ ప్రమేయ తీవ్రత తగ్గి, సాధారణ జీవనం అలవాటుగా మారితేనే తాడిపత్రి ప్రశాంతతకు వేదికగా మారేదని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు.

# ఇకపై ఇలాంటి పరిస్థితి రానివ్వను

- ఎమ్మెల్యే పరిటాల సునీత -30 లక్షలతో కల్వర్టులు, రోడ్డు నిర్మాణం చేపడుతాం
- సదాశివకాలనీ వాసులకు పరిటాల సునీత హామీ
- వరద నీటి ఇబ్బందులను స్వయంగా పరిశీలించిన పరిటాల సునీత
- 2 రోజులుగా పిల్లలు స్కూల్‌కి వెళ్లలేదన్న కాలనీ వాసులు



**అనంతపురం, ఆగస్టు 21 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం రూరల్ మండలంలో వరద నీటితో వస్తున్న ఇబ్బందుల నుంచి కాలనీ వాసులను కాపాడుకుంటామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత హామీ ఇచ్చారు. అక్కంపల్లి పంచాయితీ సదాశివ కాలనీలోని వంక రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పొంగిపొర్లింది. కాలనీలోకి నీరు రావడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. అటువైపు నుంచి ఇటువైపు రాకపోకలు రెండు రోజులుగా నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత బుధవారం పంచాయితీ రాజ్ ఇతర విభాగాల అధికారులతో కలిసి కాలనీకి వెళ్లారు. వంక నుంచి వస్తున్న నీటిని పరిశీలించారు. స్థానికంగా కాలనీ వాసులు వారు పడుతున్న ఇబ్బందులను వివరించారు. అటువైపుకు వెళ్లే మార్గం లేక రెండు రోజులుగా పిల్లలు పాఠశాలలకు కూడా వెళ్లడం లేదన్నారు. అధికారులతో కలిసి ఎలాంటి చర్యలు తీసుకోవాలన్న దానిపై చర్చించారు. జిల్లా కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ.. కాలనీ వరద నీటికి శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే 30 లక్షలు నిధులు తీసుకొచ్చి ఇక్కడ పనులు చేపడుతామన్నారు. అందుకు ప్రణాళికలు తయారు చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ముందుగా 20 లక్షలతో అధిక ప్రవాహం ఉన్న ఒక కల్వర్టు, 10 లక్షలతో రోడ్డు నిర్మాణం చేపడుతామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వంలో ఈ సమస్య తీవ్రంగా కనిపించినా.. హామీలు తప్ప నిధులు ఇవ్వలేదని విమర్శించారు. వచ్చే వర్షాకాలంలోపు ఈ సమస్య లేకుండా చేస్తామని ఈ సందర్భంగా సునీత అన్నారు.



వాగును పరిశీలిస్తున్న దృశ్యాలు

## నగరంలో ముంపు ప్రాంతాలకు
# శాశ్వత పరిష్కారం చూపిస్తాం

- కొన్ని చోట్ల కల్వర్టులు నిర్మించాల్సి ఉంది - ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్





నగరంలో పలు ప్రాంతాల్లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

**అనంతపురం అర్బన్, ఆగస్టు 21 ప్రభాతవార్త**

అనంతపురం నగరంలో చాలా ప్రాంతాల్లో కాల్వలపైపై ఆక్రమణల వలన చిన్నపాటి వర్షాలకే ఇబ్బందులు తలెత్తుతున్నాయని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. గతరెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షం వలన క ఒన్ని కాలనీల్లో ఇళ్లలో నీరు వచ్చిన నేపథ్యంలో ఆయన క్షేత్రస్థాయిలో పర్యటించారు. నగరంలోని 48వ డివిజన్‌లోని సోమనాథ్ నగర్‌తోపాటు పలు కాలనీల్లో పర్యటించారు. డ్రైనేజీల నుంచి నీరు పొంగి పొర్లి, ఇళ్లలోకి నీరు చేరి కాలనీ వాసులు పడుతున్న ఇబ్బందులను స్వయంగా పరిశీలించారు. రోడ్లపై బురద, మురుగు పేరుకుపోవడంతో వెంటనే క్లీనింగ్ చేపట్టాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. వర్షపు నీరు, డ్రైనేజీ నీరు ఉన్న చోట కూడా ఎమ్మెల్యే ఆ నీటిలో నడుస్తూ ఆయన స్వయంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వంకలపై ఇష్టాను సారంగా ఆక్రమణలు కనిపిస్తున్నాయని, కొన్ని చోట్ల కల్వర్టులు నిర్మించాల్సి ఉందన్నారు. వీటన్నింటికీ శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్నామని అన్నారు. వర్షాల నేపథ్యంలో మున్సిపల్ సిబ్బందిని ఇతర విభాగాల్ని అప్రమత్తం చేశామని ఎమ్మెల్యే ప్రసాద్ పేర్కొన్నారు.

## 22ఏ నుండి ఫ్రీహోల్డ్ అయిన భూములపై
# రెవెన్యూ రిజిస్ట్రేషన్ పునఃపరిశీలన చేయాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్

**అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 21 ప్రభాతవార్త**

జిల్లాలో ఎంఎస్ నెంబర్ 596 ప్రకారం 22ఏ నుండి ఫ్రీహోల్డ్ అయిన భూములపై రెవెన్యూ రిజిస్ట్రేషన్‌శాఖ సమన్వయంతో పునఃపరిశీలన చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ గతంలో జిల్లాలో జిఒ ఎంఎస్ నెంబర్ 596 ప్రకారం జిల్లాలో 108.309 ఎకరాల భూమి రిజిస్ట్రేషన్ చేయడం జరగగా దానిపై ప్రభుత్వ నిబంధనల ప్రకారం రీ వెరిఫికేషన్ ప్రక్రియను చేపట్టాలన్నారు. రెవెన్యూశాఖ, రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి పునఃపరిశీలన చేయాలని ఆదేశించారు. 22ఏ నుండి ఫ్రీహోల్డ్ అయిన భూమిని అసలు వారే రిజిస్ట్రేషన్ చేసుకున్నారా లేదా అనేది పరిశీలించాలన్నారు. భూమి సమస్యలపై జిల్లా రెవెన్యూ యంత్రాంగం ఖచ్చితమైన దిశలోనే ముందకు వెళ్లేలా చూసుకోవాలన్నారు. భూమి సమస్యలపై తహశీల్దార్లు నాణ్యతగా సమస్యను పరిష్కరించేలా చూడాలని ఆదేశించారు. ఆయా మండలాల పరిధిలోని గ్రీవెన్స్ ఏమున్నాయి అనేది చూసుకోవాలని, జిల్లాలోని బొమ్మనహాల్, కుందుర్పి, కంబదూరు, డి.హీరేహాల్ మండలాల పరిధిలో ఎక్కువ భూ సమస్యలు వస్తున్నాయని వాటి పరిష్కారంపై అధికారులు దృష్టి సారించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఒ జి.రామకృష్ణారెడ్డి, జిల్లా రిజిస్ట్రార్ భార్గవ్, ఆర్డీఒలు శ్రీనివాసులురెడ్డి, రాణిసుస్మిత, నగరపాలక సంస్థ కమీషనర్ పివిఎస్ఎన్ మూర్తి, సర్వే ఏడి రూప్లనాయక్, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, ఎఒ జి.మారుతి, ఆర్డీఒ కార్యాలయం డిఎఒ విజయలక్ష్మి, సబ్ రిజిస్ట్రార్లు, తదితరులు పాల్గొన్నారు.



హాజరైన అధికారులు

# గ్రామ సభలను విజయవంతం చేయండి

- త్రాగునీటి పైపులు లీకేజీ జరగకుండా నివారణ చర్యలు తీసుకోండి - జిల్లాకలెక్టర్ టి.ఎస్.చేతన్





బ్యాంకర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమీక్షిస్తున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

**శ్రీసత్యసాయిజిల్లా, ఆగస్టు 21, ప్రభాతవార్త ప్రతినిధి:**

ఈ నెల 23వ తేది నుండి రాష్ట్ర ప్రభుత్వ అత్యంత ప్రతిష్టాత్మకంగా గ్రామసభలనునిర్వహించనుందని, మండల ప్రత్యేక అధికారులు ఈ గ్రామ సభలలో పాల్గొని విజయవంతం చేయాలని శ్రీసత్యసాయిజిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ ఆదేశించారు. బుధవారం టెలీకాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి సంబంధిత అధికారులకు దిశ నిర్దేశాలు జారీ చేశారు. ప్రతి సోమవారం నిర్వహించే పిజిఆర్ఎస్ వినతులను క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యమైన పరిష్కారం అందించాలన్నారు. ఆయాగ్రామ సభలలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కార్యక్రమాలు, గ్రామాభివృద్ధిప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. 100 రోజుల ఉపాధి హామీ పలనులు కల్పిపంచడం, ప్రతి పాఠశాలలో మధ్యాహ్నభోజనం పరిశీలించడం, సంక్షేమ వసతి గృహాలు మండలాలప్రత్యేక అధికారులు తనిఖీలు చేయాలని సూచించారు. త్రాగునీటి సరఫరలో ఎక్కడా పైపులు లీకేజీకాకుండా మరమ్మత్తు పనులు చేపట్టాలని, అందుకు మండలాల ఈవో, పిఆర్‌డిలు, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీర్లు, పంచాయతీ కార్యదర్శులు ప్రతి రోజు మండల కేంద్రంలో పై పనులపై సమీక్షించుకొని నివారణచర్యలు చేపట్టాలన్నారు. దినపత్రికలలో వచ్చే ప్రతి కూల వార్తలపై సంబంధి శాఖ హెచ్‌ఓడిలు సమగ్ర విచారణజరిపి నివేదికతనకు అందజేయాలని, నిబంధనలు పాటించకుండా స్థిరాస్తి వ్యాపారులు వేసిన జిల్లాలోని అక్రమలేఔట్లను విచారించి నోటీసులుజారీ చేసి రిజిస్ట్రేషన్ శాఖకు సమాచారం ఇచ్చిక్రయ విక్రయాలుజరగకుండా చూడాలని సూచించారు. అందుకు డిపిఓ, హుడా అధికారులు సంయుక్తంగా వాటిపై చర్యలు తీసుకోవాలన్నారు.

**అర్హత కలిగిన వారికి రుణాలు మంజూరు చేయండి**

అన్ని శాఖ అధికారులు బ్యాంకర్లతో సమన్వయం చేసుకొని అర్హతకలిగిన వారికి రుణాలు మంజూరు చేయాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ సూచించారు. బుధవారం ఉదయంకలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు 2024-25 త్రైమాసికం (జూన్) ఆర్థిక సంవత్సరంకు సంబంధించి లక్ష్యసాధన ప్రగతిపై బ్యాంకర్లు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో జిల్లా సంప్రదింపుల కమిటీ జిల్లా సంప్రదింపుల కమిటీ జిల్లాస్థాయి సమీక్షా సామవేశం నిర్వహించి పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా కౌలు రైతులు, విద్యార్థులు, చేనేతలు, పండ్ల తోటల పెంపకం, పశుపోషణ, స్వయం సహాయక బృందాలు, నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పన తదితర వాటిపై వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకునే విధంగా రుణాలు మంజూరుచేసి ఆయా వర్గాల ఆర్థిక స్వావలంభను ప్రోత్సహించాలని బ్యాంకర్లకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పట్టు పరిశ్రమల శాఖ అధికారి పద్మమ్మ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుబ్బారావు, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, పశుసంవర్ధక శాఖ అధకిఆరి శుభదాస్, ఉద్యాన శాఖ అధికారి చంద్రశేఖర్, చేనేత జౌళి శాఖ రమేష్, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ చాంద్‌బాషా, అధికారి ఆర్‌బిఐ ఎల్‌డిఓ గిరిధర్, నాబార్డ్ డిడిఎం అనురాధ, ఎపిజిబి రీజనల్ మేనేజర్ రమేష్, మత్స్యశాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, వివిధ బ్యాంకులకు సంబంధించి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌ను కలిసిన నూతన జాయింట్ కలెక్టర్



కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న జాయింట్ కలెక్టర్

**అనంతపురం, ఆగస్టు 21 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బుధవారం జిల్లా కలెక్టర్ డా.వి.వినోద్‌కుమార్‌ని నూతనంగా జాయింట్ క లెక్టర్‌గా విచ్చేసిన శివ్‌నారాయణ్ శర్మ బుధవారం మ ర్యా పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## అక్రమ లేఅవుట్లలో
# ప్లాట్లు కొని మోసపోవద్దు

- మున్సిపల్ కమీషనర్ వెంకటరమణయ్య, అసిస్టెంట్ సిటీ ప్లానర్ సత్తార్

**గుంతకల్లు, ఆగస్టు 21 ప్రభాతవార్త**

గుంతకల్లు మున్సిపాలిటీ పరిధిలో అక్రమ లేఅవుట్లలో ప్రజలు ప్లాట్లు కొనుగోలు చేసి మోస పోరాదని మున్సిపల్ కమీషనర్ వెంకటరమణయ్య, అసిస్టెంట్ సిటీ ప్లానర్ సత్తార్ బుధవారం ఓ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు వారు అనధికారిక లేఅవుట్ల జాబితాను విడుదల చేశారు. పట్టణ శివారులోని కసాపురం రోడ్డు అగ్నిమాపక కార్యాలయం వెనుక సర్వేనెంబర్ 310,311,314లో 15 ఎకరాలు, ఉరవకొండ రోడ్డులో సర్వేనెంబర్ 369-బిసి. 399,400లో 13 ఎకరాలు, దోనిముక్కలరోడ్డు ఆర్డీటి కార్యాలయం వెనుకభాగాన సర్వేనెంబర్ 586 (పిఆర్‌టి)లో 0.70 ఎకరాలు, సోనియాగాంధీ ఇడబ్ల్యుఎస్ లేఅవుట్ పక్కన సర్వేనెంబర్ 595లో 5.69 ఎకరాలు, పాతగుంతకల్లు కురుబవీధిలో సర్వేనెంబర్ 492-ఎలో 5.76 ఎకరాలు, తిమ్మనచెర్ల గ్రామ పరిధిలోని ఫోర్టర్‌లైన్‌లో సర్వేనెంబర్ 118లో 3.60 ఎకరాలు, బళ్లారిరోడ్డులో సర్వేనెంబర్ 403/ఎ2లో 4.73 ఎకరాలు, గుత్తిరోడ్డు కల్వరి టెంపుల్ పక్కన సర్వేనెంబర్ 729-సిలో 1.47 ఎకరాలు, దోనిముక్కల ఆర్డీటి కాలనీ వెనుకభాగాన సర్వేనెంబర్ 563/ఎ3, ఎ4లో 3 ఎకరాలు, అలాగే పాతగుంతకల్లు ఆర్డీటి బిల్డింగ్స్ దక్షిణభాగాన సర్వేనెంబర్ 542లో 2.14 ఎకరాలను అనధికారిక లేఅవుట్లుగా గుర్తించడం జరిగిందని తెలిపారు. ఈ లేఅవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేయడం చట్టవిరుద్ధమని ఈ ప్లాట్లకు అమ్మకం, కొనుగోలుకు వీలులేకుండా రిజిస్ట్రేషన్లు చేయబడవని పేర్కొన్నారు. ఎలాంటి భవన నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేయబడవని తెలిపారు. ప్రధానంగా మౌలిక వసతులైన రోడ్లు, కరెంట్, నీళ్లు, డ్రైనేజి లాంటి సదుపాయాలు కల్పించబడవని ఈ విషయాలను ప్రజలు గమనించాలని వారు కోరారు. అలాగే అక్రమంగా ఎవరైనా లేఅవుట్లు వేసి విక్రయిస్తున్న యజమానులు, డెవలపర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారు హెచ్చరించారు.

02ATP27_02ATP27.qxd 21-08-2024 PM 10:38 Page 1



## మండల వ్యాప్తంగా పలుచెరువులకు నీరు

బ్రహ్మసముద్రం ఆగస్ట్ 21 ప్రభాతవార్త,


భైరసముద్రం చెరువు మరువ పారుతున్న దృశ్యం

మండల వ్యాప్తంగా గత మూడురోజులుగా కురుస్తున్న వర్షాలకు మండంలోని భైరస ముద్రం చెరువుకు భారీగా నీరుచేరడంతో చెరువు నిండినది మండలంలోని భైరవా నితిప్ప ప్రాజెక్టు ఎగువ కార్నాటకాలో కురుస్తున్న వర్షానికి ప్రాజెక్టుకు 47 అడుగుల మేర నీరుచేరింది మండల వ్యాప్తంగావున్న చెరువులకు నీరుచేరడంతో ఎరిగేషన్ అధికారులు అప్రమత్తమై చెరువులను పరిశీలించారు.


చెరువును పరిశీలిస్తున్న జడ్‌పిటీసి ప్రభావతమ్మ

రెవెన్యూ అధికారులతో కలిసి జడ్‌పిటీసి ప్రభావతమ్మ బ్రహ్మసముద్రం చెరువును పరిశీలించి చెరువుకట్టపైవున్న కంప చెట్లను ఉపాధిహామి పథకంద్వారా తొలగించాలని అధికారులను ఆదేశం చారు. భైరవానితిప్ప ప్రాజెక్టు దిగువ వేదావతి నదీలో వర్షపునీరు వస్తుండ టంతో వేపులపర్తి నుండి రాయదుర్గంవెళ్ళె వేదావతీనదిలో రహదారి కోతకు గురైయింది వేదావతీ నదిపై వంతెన నిర్మించకుంటే వాహనదారులకు ఇబ్బం దులు కలుగుతాయని వంతెన నిర్మించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## కోతకు గురైన రోడ్డును పరిశీలించిన కన్వినర్ శ్రీరాములు

బ్రహ్మసముద్రం ఆగస్ట్ 21 ప్రభాతవార్త,


కోతకు గురైన రోడ్డును పరిశీలిస్తున్న దృశ్యం

మండంలోని పాల వెంకటాపురం నుండి కర్నాటకా బసంపల్లికి వెళ్ళెరోడ్డు వర్షాలకు కోతకు గురైన రోడ్డును పిఆర్‌జేఈ విజయక్రిష్ణతో కలిసి భుధవారం తెలుగుదేశంపార్టీ మండల కన్వినర్ శ్రీరాములు, మల్లికార్జునతో కలిసి పరిశీలించారు రోడ్డు కోతకు గురికావడంతో ప్రజల రాకపోకలకు ఇబ్బందిగా మారిందని అధికారులకు వివరించారు ప్రజలకు ఇబ్బంది లేకుండా తాత్కాలిక మరమ్మత్తుల చేయించాలని అధికారులకు వివరించారు.

## ఉద్యానపంటలపై అవగాహన సదస్సు నిర్వహించిన ఉద్యాన అధికారి కృష్ణతేజ

బ్రహ్మసముద్రం ఆగస్ట్ 21 ప్రభాతవార్త,


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఉద్యాన అధికారి

మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో భుధవారం కళ్యాణదుర్గం ఉద్యాన పంటల అధికారి కృష్ణతేజ మండల అర్‌ఎస్కే అధికారులతో సమీక్షా సమావేశం నిర్వమించారు సమావేశంలో మాట్లాడుతూ త్వరితగతిన ఆ క్రాప్‌బుకింగ్ పూర్తిచేయాలని సూచించారు. గ్రామాలలో ఉద్యాన పంటలపై రైతులకు అవగాహన కల్పించి 40 నుండి 50 శాతం ప్రభుత్వ సబ్సిడీని ఉపయోగించుకొనేలా చూసి రైతులను ఉద్యాన పంటలవైపు వెళ్ళేలా చూడాలని సూచించారు.

## 2024-2025 మండల ప్లాన్‌పై ఉపాధిహామి సిబ్బందితో సమావేశం

బ్రహ్మసముద్రం ఆగస్ట్ 21 ప్రభాతవార్త,


సమావేశంలో మాట్లాడుతున్న ఈసి

మండంలో 2024-2025 సంవత్సరంకుగాను ఉపాధిహామి పథకంలో చేపట్టబోఏ పనుల గుర్తింపుపై ఈనెల 23 తేదీన శుక్రవారం పంఛాయితీల వారిగా గ్రామసభలు నిర్వహించి మండల ప్లాన్ తయారుచేయడంపై భుధవారం ఉపాధి సిబ్బందితో సమీక్షా సమావేశంలో ఫీల్డ్ అసిస్టెంటలు, టెక్నికల్ అసిస్టెంటలతో ఏపిఒ అవినాష్, ఈసి జయప్రకాష్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామాలలో చేపట్టబోఏ పనులను గుర్తించి గ్రామస్తులతో సమావేశంలో గ్రామానికి అవసరమైన పనులు గుర్తించాలని అన్నారు.

## గుప్త నిధుల ముఠా అరెస్టు

రాయదుర్గం, ఆగస్టు 21 ప్రభాతవార్త:

నియోజకవర్గంలోని దేవాలయాల్లో దోపిడిలకు పాల్పడుతున్న గుప్త నిధుల ముఠాను అరెస్టు చేసినట్లు డిఎస్పీ రవిబాబు పేర్కొన్నారు. బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్లో వివరాలను వెల్లడించారు. అనంతరం డిఎస్పీ మాట్లాడుతూ ఎస్పీ ఆదేశాల మేరకు సీఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో పోలీసులు మంగళవారం సాయంకాలం ఏడు గంటల సమయంలో తనిఖీలు నిర్వహిస్తుండగా రాయదుర్గం వైపు నుండి కెఏ50పి7097నెంబర్‌గల ఈటిఐఓఎస్ కారులో ఆరు మంది వ్యక్తులు వాహనంలో ఒకచిన్న వంట గ్యాస్‌సిలెండర్, ఆక్సిజన్ సిలెండర్, ఒక గ్యాస్ కట్టర్, ఇతర గుప్త నిధుల సుత్తిలు, ఇనుప ఉలులు పెట్టుకొని, సదరు వ్యక్తులు ఒక గ్యాంగ్ మెంబర్స్‌గా ఏర్పడి గుప్త నిధులు తీయాలని వెళుతుండగా కర్ణాటక రాష్ట్రం అశోక సిద్దాపురం వైపు వెళుతుండగా పోలీసులు గమనించి ముగ్గురు ముద్దాయిలను పట్టుకోగా మిగిలిన ముద్దాయిలు పారిపోయినట్లు ఆయన తెలిపారు. ఈ గ్యాంగ్‌లో సభ్యులుగా ఉన్న రాయదుర్గం పట్టణానికి చెందిన కంమసల నబీఖాన్ మరియు షేక్ వన్నూరువలీని అరెస్టు చేసినట్లు తెలిపారు. వీరితో పాటు శింగనమల మండలంలోని నాగులగుడ్డం గ్రామవాసి గంజికుంట విజయకుమార్, పెద్దవడగూరు మండలంలోని మిడుతూరు గ్రామానికి చెందిన చెల్లా శివశంకర్, అదే గ్రామానికి చెందిన బోయ వెంకటేశులు మొత్తం ఐదు మందిని అరెస్టుచేసి కోర్టుకు హాజరు పరిచినట్లు వారు తెలిపారు. ఇంకా ముగ్గురు ముద్దాయిలు పరారీలో ఉన్నారు. ఈ సందర్భంగా గుప్తనిధుల ముఠాను పట్టుకొన్నందుకు డిఎస్పీ వారిని అభినందించారు. ఈ విలేకర్ల సమావేశంలో సీఐ శ్రీనివాసులు, ఎస్పై మహమ్మద్‌వలీ మరియు సిబ్బంది పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్పి

## మండలంలో భారీ వర్షం....


రాయంపల్లి గేటు వద్ద విస్తృతంగా ప్రవహిస్తున్న నీరు....

రాయదుర్గం రూరల్, ఆగస్టు 21 ప్రభాతవార్త:

మండలంలో బుధవారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి 84.5మిలీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు ఇన్‌చార్జ్ తహసీల్దార్ రఘు తెలిపారు. ఉడేగోళం, రాయంపల్లి, బిఎన్‌హళ్లి, వడ్రవహోన్నూరు, గ్రామదట్ల, కదరంపల్లి, మల్లాపురం తదితర గ్రామాల్లో భారీ వర్షం కురిసింది.


బిఎన్‌హళ్లి చెరువులో వరువు పారుతున్న దృశ్యం

దీంతో బిఎన్‌హళ్లి, వడ్రహోన్నూరు గ్రామాల్లో చెరువుల్లోకి నీరు చేరాయి. దీంతో నిత్యావసర సరుకులు బియ్యం తడిసి ముద్దయ్యాయి. అదే విధంగా వగులు, వంకల్లో, నీరు విస్తృతంగా ప్రవహించాయి. ఉడేగోళం, బిఎన్‌హళ్లి, వడ్రహోన్నూరు, బొమ్మక్కపల్లి, కొండాపురం గ్రామాల్లో చెరువులకు నీరు చేరింది. బిఎన్‌హళ్లి, రాయంపల్లి గ్రామాల్లో రెండు పాత మిద్దెలు కూలీయి, బిఎన్‌హళ్లి గ్రామంలో వరద నీటిలో 10గొర్రెపిల్లలు కొట్టుకుపోయ్యాయి.

## వాగులో ఇరుక్కు పోయిన టిప్పర్....

### - ప్రాణాలతో బయటపడ్డ డ్రైవర్ - కొనసాగుతున్న వాగుల ఉధృతి - కలెక్టర్ సార్ స్పందించండి

కణేకల్లు, ఆగస్టు 21 ప్రభాతవార్త:


వంకలోచిక్కుపోయిన టిప్పర్...

కణేకల్లు మండల పరిధిలోని హనకనహాళ్ గ్రామంలోని సొల్లాపురంకి వెళ్లే రహదారి మంరియు బెలుగుప్ప మండలంకు వెళ్లే రహదారి గ్రామనికి ఇరువైపులా ఎటు పోకుండా వంకలు పొంగి పొర్లుతున్నాయి. బుధవారం ఉదయం ఒక టిప్పర్ వాగులోకి పోవడం వలన ఇరుక్కుపోయింది.


వంకలోనుండి బయటికి వస్తున్న ఆర్టీసి బస్సు

ప్రాణాపాయ సినతతిలో డ్రైవర్ బిక్కుబిక్కు మంటుండగా స్థానికులు గమనించి ప్రాణాలతో బయటకు తీసుకువచ్చారు. ప్రతి ఏటా ఇదే తంతు పట్టించుకునే వాళ్లే కరువయ్యారు. జల దిగ్బంధంలో హనకనహాల్లు గ్రామం ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు కానీ ఎవరూ స్పందించడం లేదని ఆ గ్రామస్థులు వాపోయారు. ఈ వంకల ఉదృతి ఇలాగే కొనసాగితే ప్రజల జీవనం చాలా కష్టమైపోతుందని జిల్లా అధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టాలని ఆ గ్రామస్థులు కోరుతున్నారు.

## చెరుగు డండి పూడ్చివేత పనులు ప్రారంభం

రాయదుర్గం రూరల్, ఆగస్టు 21 ప్రభాతవార్త:

మండలంలో గత మూడు రోజుల నుండి కురిసిన భారీ వర్షానికి కొండాపురం గ్రామసమీపంలో ఉన్న ధర్మపురం ఆడవివద్ద ఉన్నచెరువుకు గండి పడింది. ఈ విషయాన్ని తెలుసుకున్న ఇరిగేషన్ డిఈ బలరాముడు, జేఈ సాయిరాం చెరువు వద్దకు చేరుకొని గండి పనులు పూడ్చివేత పనులు ప్రారంభించారు. అదేవిధంగా బొమ్మక్కపల్లి చెరువునీరు బారీగా చేరుకోవడంతో చెరువులోనిమరువు మరమ్మత్తు పనులను చేపట్టారు. ఈ సందర్భంగా డిఈ మాట్లాడుతూ వర్షపు నీటిని నిలువ చేసుకొనేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తామన్నారు. చెరువులోనీరు నిలువఉండడంవల్ల రైతులకు వ్యవసాయ బోర్లు రిచార్జ్‌అయ్యే అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ హనుమంతు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## సీఐని సన్మానించిన క్రైస్థవ సోదరులు...

గుమ్మఘట్ట, ఆగస్టు 21 ప్రభాతవార్త:


సీఐని సన్మానిస్తున్న క్రైస్థవ సోదరులు...

రాయదుర్గం పట్టణంలోని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో రూరల్ సీఐ వెంకటరాముడుని రాయదుర్గం పాస్టర్స్ కమిటి వారు బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి సీఐకి శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా రాయదుర్గం తాలుకా ఐదు మండలాల్లో క్రైస్తవులు మరియు పాస్టర్లకు చర్చిలలో మరియు ప్రార్థన స్థలాల్లో స్వేచ్ఛాయుతముగా ప్రార్థనలు జరుపుకోవడానికి శాంతి భద్రతలు కల్పించాలని సీఐని కోరారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం తాలుకా పాస్టర్స్ అసోసియేషన్ కమిటి అధ్యక్షులు హరిక్రిష్ణ, ఉపాధ్యక్షులు వరప్రసాద్, సెక్రటరి బ్రదర్ పి.సతీష్ దానియేలు, ట్రెజరర్ జాన్‌పాల్, రాయదుర్గం కన్వీనర్ హెచ్.వెంకటంపల్లి సురేష్, రాయదుర్గం అర్బన్ హెచ్.ఆనంద్, బి. ఆనంద్, జి.సల్మాన్, సి.ప్రసాద్, శీన తదితురులు పాల్గొన్నారు.

## నీటిలో మునిగిన పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయ శాఖ సిబ్బంది

బెలుగుప్ప, ఆగస్టు 21 ప్రభాతవార్త


పొలాలను పరిశీలిస్తున్న వ్యవసాయ సిబ్బంది

మండల కేంద్రంలో రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు పంట పొలాలు నీటిలో మునిగి పోయాయి. ఈ విషయం తెలుసుకున్న వ్యవసాయ సిబ్బంది, అధికారులు పరిశీలించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో మునిగిపోయిన పొలాలను రైతులతో వివరాలను సేకరించి వారి పేర్లను నమోదు చేసుకున్నారు. వివిధ గ్రామాల్లో 96 మందికిగాను 236 ఎకరాలు నీటిలో మునిగిపోయిందని వారు తెలుపుతూ మొక్కజొన్న, వరి, ఆముదం, కంది, మిరప పంట పూర్తిగా నష్టపోయిన రైతుల నివేదికలను తెప్పించి ఉన్నతాధికారులకు అందజేయడం జరిగిందని వ్యవసాయ అధికారి పృత్యుసాగర్ తెలిపారు.

## బిజెపిలో చేరిన సమాజ సేవకులు వేణుగోపాలరావు

హిందూపురం, ఆగస్టు 21 ప్రభాతవార్త


రాష్ట్ర అధ్యక్షురాలితో వేణుగోపాల్‌రావు, చిత్రంలో జిల్లా అధ్యక్షులు శేఖర్

ప్రముఖ సామాజిక సేవకులు, దివ్య ఎడ్యుకేషన్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు పరిగి కరణం వేణుగోపాలరావు భారతీయ జనతా పార్టీ లో చేరారు. ఈ మేరకు పార్టీ జిల్లా అధ్యక్షులు శేఖర్‌తో కలిసి విజయవాడలోని ఆ పార్టీ కార్యాలయానికి వెళ్లారు. వేణుగోపాలరావుకు బిజెపి కండువా వేసి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి పార్టీలోకి ఆహ్వానించారు. ఎన్నో ఏళ్లుగా పరిగి, హిందూపురం పరిసర ప్రాంతాల్లో అనేక సేవా కార్యక్రమాలు చేసి ప్రజల మన్ననలు పొందిన వేణుగోపాలరావు బిజెపిలో చేరడం శుభపరిణామమని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానన్నారు. కేంద్ర సహాయశాఖామంత్రి శ్రీనివాసవర్మ, రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్‌లను మర్యాదపూర్వకంగా కలిశారు.

## పెద్దవంక నీటి ప్రవాహంతో దెబ్బతిన్న బ్రిడ్జిలను మరమ్మత్తులు చేయించిన మల్లికార్జున


నీటి ప్రవాహానికి కొట్టుకుపోయిన బ్రిడ్జిలను మరమ్మత్తు చేయిస్తున్న మల్లికార్జున

బెలుగుప్ప, ఆగస్టు 21 ప్రభాతవార్త

మండల కేంద్రంలో బుధవారం కురిసిన వర్షానికి పెద్దవంకపై ఉన్న బ్రిడ్జి పూర్తిగా దెబ్బతినడంతో మరమ్మత్తుల కోసం తెలుగుదేశం కార్యదర్శి మల్లికార్జున రాష్ట్ర మంత్రి, ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్‌కు విన్నవించగా వెంటనే ఆయన మరమ్మత్తులు చేపట్టమని నాయకునికి తెలియజేయడంతో మరమ్మత్తులు చేయించి రాకపోకలు యదావిధిగా జరిగేలా ఏర్పాటు చేశారు. అదే విధంగా చిన్న వంకలో పూర్తిగా వేసిన పంటలు కంది, ఆముదం పూర్తిగా కొట్టుకుపోయాయి. అందుకుగాను వారు ఆర్థిక నష్టం కలిగిందని న్యాయం చేయాలని కోరారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు బ్యాగులు పంపిణీ

లేపాక్షి, ఆగస్టు 21 ప్రభాతవార్త


విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన లేపాక్షిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ మహబూబ్‌బాష ఆధ్వర్యంలో లేపాక్షి తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ జయప్ప విద్యార్థులకు బ్యాగులను పంపిణీ చేశారు. హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నేతృత్వంలో హిందూపురం నియోజకవర్గంలో విద్యాభివృద్ధిలో భాగంగా బుధవారం విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కన్వీనర్ జయప్ప మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ పాలనలో విద్య సర్వతో ముఖాభివృద్ధి చెందిందన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలను అభివృద్ధి పర్చడంతో పాటు విద్యార్థులు చదువుకునేందుకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలన్నారు. కార్పోరేట్ జూనియర్ కళాశాలలకు ధీటుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలను తెలుగుదేశం ప్రభుత్వ పాలనలో తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు అవసరమైన డిజిటల్ తరగతులను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, విద్యాసామాగ్రిని అందచేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగానే విద్యార్థులకు బ్యాగులను అందచేయడం జరిగిందన్నారు. ప్రిన్సిపాల్ మహబూబ్‌బాష మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అర్హులైన అధ్యాపకులు వున్నారన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్యాభ్యాసాన్ని విద్యార్థులకు అందిస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చేర్పించాలని సూచించారు. ఎంఇఒ నాగరాజు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలన్నారు. విద్యతోనే దేశాభివృద్ధి సాధ్యమని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అనితకుమారి, శ్రీదేవి, క్రిష్టప్ప, ఆదినారాయణ, పెద్దయ్య, హరిప్రసాద్, ఆంజనేయులు, సుబ్రమణ్యం, శిరీష, కార్యాలయం సిబ్బంది సుజాత, తదితరులు పాల్గొన్నారు.

## గుత్తిలో భారీ వర్షం జలదిగ్బంధంలో కాలనీలు

గుత్తి, ఆగస్టు 21 ప్రభాతవార్త


నీటి దిగ్బంధంలో కాలనీ దృశ్యం

గుత్తి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో బుధవారం తెల్లవారుజామున భారీ వర్షం కురవడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురికాగా రైతులు కాస్తా నట్టేట మునిగారు. 6.7 సెంటీమీటర్ల మేర వర్షపాతం నమోదైంది. మున్సిపల్, అటవీశాఖ, వ్యవసాయశాఖతో పాటు పలు హాస్టళ్ల ప్రాంగణంలో నీరు చేరింది. వీరారెడ్డికాలనీ, సిపిఐ కాలనీ, న్యూ సిపిఐ కాలనీ, గుత్తిఆర్‌ఎస్‌లోని పలు కాలనీలు పూర్తిగా జలమయమై నీరు ఇళ్లలోకి ప్రవేశించింది. జక్కలచెరువు గ్రామ చెరువుకు గండిపడడంతో అధికారులు యుద్ధప్రాతిపదికన పూడ్చివేతకు చర్యలు చేపట్టారు. గ్రామీణ ప్రాంతాల్లో పలు వంకలు ఉదృతంగా ప్రవహించడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పలు చెరువులకు పూర్తిస్థాయిలో నీరు చేరడంతో మరువులు పారాయి. వర్షం కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది.


నేల కూలిన పక్కా గృహం

## తాత్కాలిక కట్టడాలను మూడు రోజుల్లో తొలగించండి....

డి.హీరేహాళ్, ఆగస్టు 21 ప్రభాతవార్త:


యజమానులతో మాట్లాడుతున్న అధికారులు...

మండల కేంద్రం లోని బైరాపురం నుండి బళ్ళారికి పోవు జాతీయ రహదారి 150-ఏఒక కిలో మీటరు నిర్మాణ పనులను త్వరిత గతిన పూర్తి చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ ఈ నెల 19వ తేదీన భూస ముపార్జన సమావేశంలో ఆదేశించారని, కావున మండల కేంద్రంలోని ఒక కిలోమీరు నిర్మాణ పనులను త్వరిత గతిన పూర్తి చేయడానికి పరిహారం రుసుమును తీసుకున్న వారు శాశ్వత, తాత్కాలిక కట్టగములను మూడు రోజుల లోపుల స్వతహాగా తొలగించుకో వాలని తహసీల్దార్ అనిల్ కుమార్, ఎస్పై గురుప్రసాద్‌రెడ్డిలు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని రోడ్డుకు ఇరువైపుల ఉన్న యజమానులను ఆదేశించారు. కావున మూడు రోజుల్లోపు స్వతహాగా యజమానులు తొలగించాలని ఆదేశించారు.

## పిల్లలపై లైంగిక దాడులు చేసిన కామాంధులను వెంటనే ఎన్‌కౌంటర్ చేయాలి

### - ఎన్‌ఎఫ్‌యు మహిళా సమైఖ్య

కణేకల్లు, ఆగస్టు 21 ప్రభాతవార్త:


విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎన్‌ఎఫ్‌యు మహిళా సమైఖ్య నాయకురాలు...

చిన్నారులపై లైంగిక దాడికి పాల్పడిన కామాంధులను వెంటనే ఎన్‌కౌంటర్ చేయాలని ఎన్‌ఎఫ్‌ఐడబ్ల్యు మహిళా సమైఖ్య జిల్లా కార్యదర్శి పద్మావతి అన్నారు. బుధవారం కణేకల్లు మండల సిపిఐ పార్టీ కార్యాలయంలో సిపిఐ అనుబంధం ఎన్‌ఎఫ్‌ఐడబ్ల్యు మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సమైఖ్య కార్యదర్శి పద్మావతి మాట్లాడుతూ భారతదేశంలో జరుగుతున్న మహిళలు అయితే నేమి చిన్నారులు పైన హత్యాచారాలకు జరుగుతుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అత్యాచారానికి వడిగట్టిన కామాంధులకు తక్షణమే ఉరి లేదా ఎన్‌కౌంటర్ చేస్తేనే ఇలాంటి అరాచకాలు పునరుద్దం కాకుండా ఉంటాయని అన్నారు. నష్టపోయిన వారి కుటుంబానికి న్యాయం జరుగుతుందని, ఆనాటి మహాత్మా గాంధి మన భారతదేశంలో ఒంటరిగా మహిళ అర్ధరాత్రి తిరిగిన రోజే భారతదేశానికి నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లు అన్నారు. ఇందిరమ్మ కాలనీలో చిన్నపాటి వర్షం వస్తే అక్కడ నివసిస్తున్న నివాసులకు ఇటు ఉపాధి కోసం చిన్నపిల్లలు బడికి పోవాలన్న ఎవరైనా మరణించిన వారికి తీసుకు పోవాలంటే పోలేని పరిస్థితి. ఎందుకంటే తిరిగే రస్తా బురద మాయం నడవలే పరిస్థితిఉంది కాబట్టి స్థానిక ఎమ్మెల్యే తక్షణమే రోడ్లు నిర్మించాలని అలా మిగతా కాలనీలో మౌలిక వసతులతో ఏర్పాటుచేసి నీరు విద్యుత్తు రోడ్లను నిర్మించాలని అన్నారు. తక్షణమే ఆ కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించకపోతే రాబోయే రోజుల్లో కాలనీ వాసులను తీసుకొని పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైఖ్య జిల్లా సహాయ కార్యదర్శి పార్వతిప్రసాద్, సిపిఐ మండల కార్యదర్శి గౌస్‌పీర్, మహిళా సమైఖ్య మండల కార్యదర్శి అబిదాబి, మండల అధ్యక్షురాలు హసీనా, లలిత, రహిమ తదితరులు పాల్గొన్నారు.

## అనధికారిక లేఅవుట్లలో ప్లాట్లు కొనరాదు

### -కమీషనర్ శ్రీనివాసులు

గుత్తి, ఆగస్టు 21 ప్రభాతవార్త


మున్సిపల్ కమీషనర్ మాట్లాడుతున్న దృశ్యం

గుత్తి మున్సిపల్ పరిధిలోని పలువురు స్థిరాస్తుల విక్రయదారులు అనుమతులు లేకుండానే లేఅవుట్లు వేసి ప్లాట్లు విక్రయిస్తున్నారని వాటిని ప్రజలు కొనుగోలు చేసి ఇక్కట్ల పాలుకారాదని మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసులు తెలిపారు. బుధవారం ఆయన ఛాంబర్‌లో మాట్లాడుతూ అప్రూవల్ లేని లేఅవుట్లలో ప్రభుత్వపరంగా ఎలాంటి సౌకర్యాలు కల్పించబోవన్నారు. కొనుగోలు దారులు అనుమతులు వున్నవి లేనివి తెలుసుకుని ప్లాట్లు కొనాలన్నారు. ఈ మేరకు ఆయన 11 సర్వేనెంబర్లలో 22 ఎకరాల మేర అనధికారిక లేఅవుట్ల జాబితా విడుదల చేశారు. విక్రయదారులు అనధికారికంగా ప్లాట్లను ప్రజలకు విక్రయిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## వాల్మీకి విగ్రహప్రతిష్ఠ మందిర నిర్మాణానికి భూమిపూజ


మందిర నిర్మాణానికి భమిపూజ చేస్తున్న దృశ్యం

గుత్తి, ఆగస్టు 21 ప్రభాతవార్త

మండలంలోని లచ్చానుపల్లి గ్రామం లో ఏర్పాటు చేయను న్న వాల్మీకి విగ్రహ ప్రతిష్ఠ మందిరానికి బుధవారం వాల్మీకి సంఘం జిల్లా కార్యద ర్శి కృష్ణ భూమిపూజ చేశారు. రామాయణం సృష్టికర్త శ్రీవాల్మీకి మహర్షి నేటి సమాజానికి ఆదర్శప్రాయుడని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జయరాం, కొత్త శ్రీధర్, కొనకొండ్ల సూరి, సంజీవయ్య, వెంకటరాముడు, సుధాకర్, మస్తాన్, కొండయ్య, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

శెట్టూరు, ఆగస్టు 21 ప్రభాతవార్త


మృతిచెందిన రైతు కురుబ రవి

మండలంలోని లింగదీర్ల పల్లి గ్రామస్తుడు కురుబ రవి(48) ఎన్/ఆఫ్ మల్లప్ప మంగళవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకుని మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు తెలియజేస్తూ.. తనకున్న 4.50 ఎకరాల పొలంలో బోర్లు వేయడానికి, పంటలు పెట్టడానికి సుమారు 6 లక్షల అప్పులు చేసినాడని ఈ అప్పులు తీర్చక పోవడంతో మనస్తాపం చెందిన ఇంట్లో ఉరివేసుకుని చనిపోయాడని భార్య కురుబ రేణుకమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. భార్య ఫిర్యాదు మేరకు స్టేషన్ హెడ్‌కానిస్టేబుల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఎస్‌సి, ఎస్‌టి, వెనుకబడిన వర్గాల వారి గ్రీవెన్స్‌కు వచ్చిన అర్జీలు త్వరితగతిన పరిష్కరించాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్


అర్జీలను స్వీకరిస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్


పాల్గొన్న అధికారులు

అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 21 ప్రభాతవార్త

అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో బుధవారం సాంఘిక, గిరిజన సంక్షేమశాఖల ఆధ్వర్యంలో షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల వర్గాల నుండి ఫిర్యాదుల సేకరణకు నిర్వహించిన ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ అర్జీలను స్వీకరించారు. ఇందులో అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, ఎస్‌డిసి శిరీష, వ్యవసాయశాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, జెడ్‌పి సిఇఓ, డిఆర్‌డిఎ పిడి ఓబులమ్మ, వివిధశాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టి ప్రత్యేక గ్రీవెన్స్‌ను దాదాపు ఐదు సంవత్సరాల తరువాత చేపట్ట డం జరుగుతోందని కావునా ప్రజల నుండి 268 అర్జీలను స్వీకరించడం జరిగిందన్నారు. అర్జీలను ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం త్వరగా పరిష్కరించే విధంగా వుండాలన్నారు. జిల్లా స్థాయి అధికారులు, డివిజన్, మండల స్థాయి అధికారి వారంలో ప్రతి బుధవారం సాయంత్రం 3 నుండి 4 గంటల వరకు విసిటింగ్ హవర్స్‌గా మీ కార్యాలయాల్లో నోటీసు బోర్డులో డిస్ప్లేగా స్పష్టమైన తెలుగులో వ్రాసి వుంచాలన్నారు. ఉద్యోగుల సమస్యలపై గ్రీవెన్స్ కూడా నిర్వహించాలన్నారు. కొన్ని ఉద్యోగ నియామకాలు చేపట్టాలని వాటిలో గురుకుల పాఠశాలలో కుకింగ్ పోస్టులు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పదోన్నతులు చేపట్టేందుకు చర్యలు, సోషల్ వెల్ఫేర్, సర్వశిక్ష అభియాన్‌లో స్వీపర్ పోస్టులు భర్తీ చేయుటకు చర్యలు, రెవెన్యూశాఖలో సీనియర్ అసిస్టెంట్ పదోన్నతులు చేపట్టాలన్నారు. కొన్ని ప్రాంతాల్లో ఎస్‌సి, ఎస్‌టి వారికి స్మశానవాటిక స్థలాలు లేవని ఆర్జీలు, తహశీల్దార్ దీనికి సంబంధించి స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేసి స్థలాలను గుర్తించి వారికి కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి విజయవాడలో జిల్లా కలెక్టర్లు, ఎస్‌పిల సమావేశాన్ని నిర్వహించడం జరిగిందని ఇందులో గురుకుల పాఠశాలలో జిల్లాకు 193 సీట్లు కేటాయించాలని కోరడం జరిగిందని అందుకుగాను అనుమతి ప్రభుత్వం నుండి లభించిందని వాటిని ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు భర్తీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో వర్షాలు పడుతున్న కారణంగా ఇరిగేషన్, హార్టికల్చర్, వైద్యఆరోగ్య, అగ్రికల్చర్, ఇతర శాఖల అధికారులు మండల, గ్రామస్థాయి అధికారులను అప్రమత్తం చేస్తూ ప్రాజెక్టులు, చెరువులు, కుంటలు, వాగులు, రోడ్లు ఇతర అవసరాలను గుర్తించి మరమ్మతులకు కావాల్సిన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టేందుకు ఎలాంటి అనుమతులు కావాల్సి వున్న వెంటనే తీసుకుని పనులు పూర్తి చేసేలా చూడాలన్నారు. ప్రజలకు, పశువులకు ఎలాంటి నష్టం జరగకుండా చూడాలన్నారు. జిల్లాలో ఎస్‌సి, ఎస్‌టి సమస్యలు ఎక్కువగా వున్నందున ఎస్‌సి, ఎస్‌టి ప్రత్యేక గ్రీవెన్స్ ఏర్పాటు చేయాలని కోరగా వెంటనే స్పందించి ఈ రోజు గ్రీవెన్స్ ఏర్పాటు చేయడం పట్ల జిల్లా కలెక్టర్‌కు జిల్లా స్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు యల్లన్న, దాస్, సాకే చిరంజీవిలు అభినందలు తెలుపుతూ పుష్పగుచ్ఛం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డిసి శిరీష, వ్యవసాయశాఖ జెడి ఉమా మహేశ్వరమ్మ, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, డిటిసి వీర్రాజు, డిపిఇ ప్రభాకర్‌రావు, కలెక్టరేట్ ఏఓ జి.మారుతి, సిపిఓ అశోక్‌కుమార్, డిఆర్‌డిఎ పిడి ఓబులమ్మ, డ్వామా పిడి వేణుగోపాల్‌రెడ్డి, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూకొఠారి, పిడి విజయలక్ష్మి, జిల్లా సైనిక సంక్షేమఅధికారి పి.తిప్పేస్వామి, డిఎంహెచ్ఓ డాక్టర్ ఈబి.దేవి, జిల్లా ఆరోగ్యశ్రీ కో ఆర్డినేటర్ డాక్టర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, సివిల్ సప్లై డిఎం రమేష్‌రెడ్డి, సర్వే ఏడి రూప్లానాయక్, డిటిడబ్ల్యుఓ రామాంజినేయులు, జిల్లా ఉపాధి కల్పన అధికారి కళ్యాణి, డిఎస్‌పి ప్రతాప్, వికలాంగుల సంక్షేమశాఖ ఏడి రసూల్, డిసిహెచ్ఎస్ పాల్ డాక్టర్ రవికుమార్, ఇంటర్మీడియట్ బోర్డు ఆర్ఐఓ వెంకటరమణనాయక్, ఎల్‌డిఎం నర్సింగ్‌రావు, సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రూరల్‌లో భారీ వర్షంతో పలు కాలనీలు జలమయం

## పలు వీధులు,ఇండ్లు, కాలనీ లోకి చేరిన వర్షపు నీరు


కురుకుంటలోని వైఎస్ఆర్ కాలనీ వీధుల్లో చేరిన నీటిని పరిశీలిస్తున్న నాయకులు,


రుద్రంపేటలోని విశాంతినగర్‌లో చేరిన వర్షపు నీటిని జెసిపితో తొలగిస్తున్న దృశ్యం


సిండికేట్‌నగర్ సమీపంలోని కాలనీలో చేరిన వర్షపు నీరు


ఉప్పరపల్లిలోని జగనన్న కాలనీలో చేరిన వర్షపు నీరు

అనంతపురం రూరల్,ఆగస్టు21ప్రభాతవార్త:

అనంత రూరల్ మండల పరిధిలో గత మూడు రోజులుగా కూరిసిన భారీ వర్షానికి రూరల్‌మండలంలోనికక్కలపల్లి కాలనీ, కురుకుంట, పాపం పేట, రాజీవ్‌కాలనీ, రుద్రంపేట, చిన్నం పల్లి,కందూకురు ,కొడిమి,అక్కంపల్లి, చియ్యేడు, ఆకుతో టపల్లి, కాటిగానికాలువ,కక్కలపల్లి,ఉప్పరపల్లి, ఇటుకల పల్లి, మన్నీల, కామారుపల్లి,ఆలమూరు, కట్టకిందపల్లి,తాటిచెర్ల, సోమ ల దొడ్డి, పాములాయి గ్రామ పంచాయితీలోని పలు కాలనీలు అన్నీ జలమ యం అయ్యాయి.

కక్కలపల్లి కాలనీ పంచాయి తీలోని ఆదర్శనగర్,ఆదే విధ ంగా కురుకుంట పంచాయితీలోని వైఎస్ఆర్ కాలనీ,ఎ. నారా యణ పురం పంచాయితీలోని పాపంపేట లోని వీదుల్లోను, ఆదే విధం గా రుద్రంపేట పంచాయితీలోని విశ్వశాంతి నగర్‌లోని కాలనీ లోను,ఉప్పరపల్లి పంచాయితీలోని జగనన్న కాలనీలో ను,రా చానపల్లి పంచా యితీలోని సిండికేట్‌నగర్ సమీపంలోని కాలనీల్లో వర్షపు నీరు చేరడంతో కాలనీ ప్రజలు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కోడంతో రూరల్ మండలంలోని ఏ గ్రామా ల్లోని నాయకులు ఆ గ్రామాల్లో వరద ప్రాంతాల్లో పర్యటించి ప్రజ ల ఇబ్బందులను తెలుసుకుని కాలనీలో నిలిచిన వర్షపు నీటిని తొలగింపుకు కృషి చేశారు.రుద్రంపేటలో విశ్వశాంతి నగర్‌లో చేరిన వర్షపు నీరును గ్రామ సర్పంచ్ సుగాలి పద్మావతి భర్త ఆది నారాయణ నాయక్ జెసిపితో కాలువ తీయించి వాటీని తొలగించారు.అదే విధంగా కురుకుంట పంచాయితీ వైఎస్సా ఆర్ కాలనీలో నిలిచిన వర్షపు నీటిని తొలగించాడానికి వైసిపి నాయకులు కిరణ్ కుమా ర్‌రెడ్డి,సం జీవరెడ్డి,మహమ్మద్‌రఫిలు కృషి చేశారు. ఉప్పర పల్లిలోని జగనన్న కాలనీలో కార్యదర్శి ప్రేమ్‌కుమార్ పర్యటి ంచి వర్షపు నీరు చేరిన ప్రాంతాన్ని పరిశీలి ంచారు. రాచానపల్లి పంచాయితీ సండికేట్ నగర్ సమీపంలోని కాలనీలో ఎంపిటిసి కృష్ణారెడ్డి,టిడిపి నాయకులు బిల్లా నాగ రాజు,పూత్త ఎర్రిస్వా మి,బుల్లెట్ రఫి పర్యటించి వర్షపు నీరు చేరిన ప్రాంతాన్ని పరిశీలించి నీరు చేరిన విషయాని ఎమ్మెల్యే పరిటాల సునీతకు తెలియజేసి ప్రత్యయ్నపనులు చేపట్టారు.

# రాచానపల్లి గ్రామ ఫిల్డ్ అసిస్టెంట్‌గా సతీష్‌రెడ్డి


పరిటాల సునీతమ్మకు కృతాజ్ఞతలు తెలుపుతున్న ఫీల్డ్ అసిస్టెంట్ కుటుంబ సభ్యులు టిడిపి నాయకులు

అనంతపురం రూరల్, ఆగస్టు21ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం రా చానపల్లి గ్రామ పంచాయితీ ఫిల్డ్ అసిస్టెంట్‌గా ఎంపిటిసి 1 కృష్ణా రెడ్డి కుమారుడు అయిన సతీ ష్‌రెడ్డిని పార్టీ అదిష్టనంగా నియ మించడంతో బుధవారం ఎంపి టిసి కృష్ణారెడ్డి, ఫిల్డ్ అసిస్టె ంట్ సతీష్‌రెడ్డి గ్రామ నాయ కులతో కలసి ఎమ్మెల్యే పరిటాల సునీ తమ్మ నివాసనానికి వెళ్లి ఎమ్మెల్యేకు పుష్పగుచ్చాం అందజేసి కృతాజ్ఞ తలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఫిల్డ్ అసిస్టెంట్ సతీష్ రెడ్డి మాట్లాడు తూ మా నాన్న అయిన ఎంపిటిసి కృష్ణారెడ్డి గత కొన్ని సంవత్సరాలుగా గ్రామ పంచాయితీకి చేస్తున్న సేవలను గుర్తించి పార్టీ అధిష్టనం,అదే విధంగా పరి టాల కుటుంబం నాకు రాచానపల్లి పంచాయితీ ఫిల్డ్ అసిస్టెంట్‌గా అవకాశం కల్పించడం జరిగిందని నా మీద నమ్మకంతో ఈ అవకాశంను కల్పించిన ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మకు,యువ నాయకులు పరిటాల శ్రీరామ్‌కు, పరిటాల సిద్ధార్థాకు రుణపడి ఉంటామన్నారు. నా ఎంపికకు సహకరించిన స్థానిక నాయకులకు,కార్యకర్తలకు పేరుపేరున ధన్యవాధములు తెలియ జేయడం జరుగుతందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బిల్లా నాగరాజు,పూత్త ఎర్రిస్వామి,బుల్లెట్ రఫి,వెంకటేష్,బోజయ్య, రవి ,గోపా ల్,సాకే వీరాంజినేయులు, బండి ఈశ్వరయ్య,కోడి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# దాదు కుటుంబానికి అండగా నిలిచిన దండు శ్రీనివాసులు


దాదును ఓదార్చుతున్న టిడిపి నేతలు

శింగనమల, ఆగస్టు 21 ప్రభాతవార్త

మండలకేంద్రంలో టిడిపి కార్యకర్త గాజుల దాదు భార్య అనారోగ్యంతో మంగ ళవారం మృతి చెందింది. ఆమెకు ఐదు సంవత్సరాల అబ్దుల్, రెండు సంవత్స రా ల ఆలియా పిల్లలు ఉన్నారు. వారి రోధన చూసిన గ్రామస్తులు కన్నీటి పర్యంత మయ్యారు. విషయం తెలుసుకున్న తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు 10వేలు ఆర్థిక సాయం అం దించి, తెలుగుదేశం పార్టీ మీ కుటుంబానికి అండగాఉంటుందని తెలిపా రు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు ఎం.ఆదినారాయణ, కాయల సురేష్ యాద వ్, బాబావలి, కాయల శివశంకర్, ఛాంద్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతు పంట నమోదు చేసుకోవాలి


ఇటుకలపల్లిలో పంటలను పరిశీలితున్న అధికరులు

అనంతపురం రూరల్, ఆగస్టు 21ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం లో ని ప్రతి రైతు వారు ఏసిన ప ంటను తప్పకుండా నమోదు చేసుకోవాలని ఏఓ శశికళ తెలిపా రు. బుధవారం అనంత రూరల్ మండలం ఇటుకలపల్లి గ్రామం లోని ఆర్ఎస్‌కె పరిధీలో గల ఈ పంట నమోదు కార్యక్రమాని ఆ మె పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో పంటలు సాగు చేసిన ప్రతి రైతు వారి పంటలను తప్పకుండా ఈ క్రాస్ బుకింగ్‌ను నమోదు చేసుకోవాలని ఆదే విధంగా కౌలుకు సాగు చేసిన ప్రతి కౌలు రైతు గుర్తింపు కార్డును పొందాలన్నారు. ప్రత్యామ్నాయ పంట విత్తనాలు ఏమి కావాల్లో రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మురళికృష్ణ,హేమ,పావని,గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బిసి హాస్టల్ వార్డెన్ల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక


రాష్ట్ర అధ్యక్షులు జిల్లా కార్య వర్గాన్ని సన్మానిస్తున్న దృశ్యం


ఉత్తమ ఏబిసిడబ్ల్యూఓ సుభాషిని సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 21 ప్రభాతవార్త

నగరంలో మూడో రోడ్డులో ఉన్న బిసి బాయ్స్ హాస్టల్‌లో బుధవారం బిసి హాస్టల్ వార్డెన్ల సంఘం కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నూతన జిల్లా కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. జిల్లా అధ్యక్షులుగా మారుతి ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా సుజాత, కోశాధికారిగా వీరన్నలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని రాష్ట్ర అధ్యక్షులు మస్తాన్ తెలిపారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు. అదే విధంగా ఆగస్టు 15వ తేది ఉత్తమ అవార్డులు అందుకున్న ఏబిసిడబ్ల్యూఓ సుభాషిని, మస్తాన్‌లను ఘనంగా సన్మానించారు. అదే విధంగా మస్తాన్‌ను రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా ప్రత్యేకంగా కార్యవర్గ సభ్యులు సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్లు సుభాషిని, గం గాద్రి, గంగమ్మ, వార్డెన్ల సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# గొర్రెలు కోళ్లు పశువుల షెడ్లకు దళిత గిరిజనులకు అర్హత లేదా

బుక్కరాయసముద్రం ఆగస్టు 21 ప్రభాతవార్త

గొర్రెలు కోళ్ల పశువుల షెడ్ల నిర్మాణానికి దళిత గిరిజనులకు అర్హతలేదాని సిపిఎం మండల కమిటి ప్రభుత్వన్ని డిమాండుచేస్తా ఉంది. ఈ సందర్భంగ సిపిఎం మండల కమిటి నాయకులు బుదవారం విలేకర్లతో మాట్లడుతూ బు క్కరాయసముద్రం మండల పరిదిలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్,వెటర్నరీ కొర్రపాడు,బుక్కరాయసముద్రంలో ఉన్నాయి ఇందులో పశువులు, గొర్రె లు, కోళ్లషెడ్ల నిర్మాణం కోసం 14 గ్రామసచివాలయాల నుండి 88 దర ఖాస్తులు ఇచ్చారు.ఇందులో 8 సచివాలయాల్లో ఒక్క దళితుడులేడా 3 సచి వాలయాల్లో మాత్రం 4గురు గిరిజనులు మాత్రమే ఉన్నారు.బుక్కరాయస ముద్రం మేజర్ పంచాయితీలో 5 గ్రామ సచివాలయాలు ఉన్నా ఇందులో ఒక్క దళితుడు కూడదరఖాస్తూ చేసుకోలేదు కారణం ఏమిటి,మంజూరైయిన వాటిలో 50శాతంఎస్సీ,ఎస్టీలకు మంజూరుచేయాలి కొద్దిమందికి పొజిషన్ సర్టిఫికేట్ ఉండి ఔత్సాహికంగా దూరం అవుతున్నారు.ఇప్పటికైయినా దళిత గిరిజనుల లబ్ధిదారుల సంఖ్యను పెంచేందుకు గడువును పెంచి అదికారు లు చొరవ చూపాలని సిపిఎం మండల కమిటి సభ్యులు మండల కార్యదర్శి కుళ్ళాయప్ప,కమిటి సభ్యులు నాగేంద్ర,నెట్టికంటి,సంజీవరెడ్డి,శ్రీనివాసులు కోరారు.

# శింగనమల సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన కౌలుట్లయ్య


నూతన సిఐకి శుభాకాంక్షలు తెలియజేస్తున్న దృశ్యం

శింగనమల, ఆగస్టు 21 ప్రభాతవార్త

శింగనమల సర్కిల్ ఇన్స్‌పెక్ట ర్‌గా బుధవారం కౌలుట్లయ్య బాధ్యతలు స్వీకరించారు. సాధా రణ బదిలీల్లో భాగంగా ఇక్కడ పని చేస్తున్న సిఐ శ్రీధర్ బుక్క రాయ సముద్రంకు బదిలీ అయ్యా రు. కర్నూలు సిఐడిలో పని చేస్తున్న కౌలుట్లయ్యకు శింగనమల సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా బదిలీ కావడంతో ఆయన సిఐ శ్రీధర్‌తో బాధ్యతలు స్వీకరిం చారు. ఈ కార్యక్రమంలో నార్పల ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి, గార్లదిన్నె ఎస్ఐ గౌస్, శింగనమల ఎఎస్ఐ చితంబ రప్ప, ఇతర పోలీసు సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకి దరఖాస్తులు ఆహ్వానం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 21 ప్రభాతవార్త

జిల్లాలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, మున్సిపల్ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో పని చేయనున్న ప్రధానోపాధ్యాయుల, ఉపాధ్యాయుల నుంచి 2024 సంవత్సరానికిగాను జిల్లా స్థాయి, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకి దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతోందని డిఇఓ బి.వరలక్ష్మి ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ నెల 25న సాయంత్రం 5 గంటల్లోపు దరఖాస్తులు అందజేయాలని కోరారు.

# ఫీజులు వసూలు చేసే మీద ఉన్న శ్రద్ధ విద్యార్థులకు వసతులు కల్పించడంలో లేదా..?

## - ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, బిసి విద్యార్థి సంఘం నేతలు


నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థి సంఘాల నేతలు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 21 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా వడియం పేట దగ్గర ఉన్న నారాయణ మహిళా జూని యర్ కళాశాలలో గత వారం రోజుల నుంచి నీళ్లు రాక మహిళా విద్యార్థులు ఇబ్బం దులు పడుతున్నారని ఏఐఎస్ ఎఫ్, ఎస్ఎఫ్ఐ, బిసి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో విద్యార్థు ళతో కలిసి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రమణయ్య, కుల్లాయి స్వా మి, పరమేష్, సురేష్‌లు మాట్లాడుతూ.. గత నెల రోజుల నుంచి నారా య ణ కళాశాల మహిళా విద్యార్థినిలకు నీళ్లు రాకుండా అవస్థలు పడుతున్న నారాయణ విద్యా సంస్థల యాజమాన్యం పట్టించుకోలేదని వారు పేర్కొ న్నారు. ఈ విషయంపై ఆర్ఐఓ స్పందించి పరిష్కరించకపోతే ఆర్ఐఓ కార్యా లయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరి ంచారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంజునాథ్, ఉమా మహేష్, తారక్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్‌ను కలిసిన దేవా నరేష్


మంత్రి లోకేష్‌తో దేవా నరేష్

అనంతపురం ఓల్డ్‌టౌన్, ఆగస్టు 21 ప్రభాతవార్త

రాష్ట్ర ఐటి, విద్యాశాఖామ ంత్రి నారా లోకేష్‌ను నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫో ర్స్ జాతీయ ఉపాధ్యక్షులు, దేవా ట్రస్ట్, వ్యవస్థాపకులు దేవా నరేష్ బుధ వారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందచే శారు. ఈ సందర్భంగా దేవా నరేష్ మాట్లాడుతూ కరోనా సమ యం లో అన్నదానం, నిత్యా వసరస రుకుల పంపిణీ, ఆర్డీటి ఆసుపత్రికి ఆక్సిజన్ సిలిండర్లు పంపిణీ చేయడం వంటి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామని, అలాగే కోటి మందికి అన్నదానం చేయాలనే సంకల్పంతో మహాశివరాత్రి సమయంలో శ్రీశైలంకు కాలినడకన వచ్చే భక్తు లకు అన్నదానం కార్యక్రమం, మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి భక్తులకు సేవలందించామని అలాగే మానవ హక్కుల పరిరక్షణ కోసం చేపడుతున్న కార్యక్రమాల గురించి మంత్రి లోకేష్‌కు వివరించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు ఇలాగే కొనసాగించండి ప్రభుత్వం అండగా వుంటుందని మంత్రి నారా లోకేష్ భరోసా కల్పించారు.

# అకాడమిక్ క్యాలెండర్‌రు ఆవిష్కరణ


అకాడమిక్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 21 ప్రభాతవార్త

జిల్లా సాధారణ పరీక్ష మండలి అకాడమిక్ క్యాలెండర్‌ను బుధ వారం జిల్లా విద్యాశాఖ అధికారి బి.వరలక్ష్మి, పరీక్షల విభాగము ఏసి గోవిందనాయక్, ఏడి కృష్ణ య్య, డిసిఈబి కార్య దర్శి పురు షోత్తం బాబు, కార్యాల యం పర్యవేక్షకులు ఆదినా రాయణ, సరళ కుమారి కలిసి ఆవిష్కరించారు. 232 పాఠశాల దినాల్లో పరీక్షల తేదీలు, అలాగే సెలవు దినాలను తెలియజేస్తూ అకాడమిక్ క్యాలెం డర్‌ను తయారు చేయడం జరిగిందన్నారు. ప్రతి పాఠశాల హెచ్ఎం అకాడ మిక్ క్యాలెండర్‌ను తప్పకుండా అమలు చేయానలి డీఈఓ ఆదేశించారు. అన్ని పాఠశాలల్లో అకాడమిక్ క్యాలెండర్ అమలు అయ్యేలా డిప్యూటీ డీఈ ఓలు, ఎంఈఓలు చర్యలు సూచించారు.

# జిఓ నెంబర్ 203ను సమగ్రంగా అమలు చేయాలి


రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 21 ప్రభాతవార్త

శ్రీకృష్ణదేవరాయ యూనివ ర్సిటీ గతంలో మాజీ వైస్ ఛాన్ స్ల లర్ పి.కుసు మకుమారి ప్రభుత్వ రోస్టర్ నిబంధనలు, ఎపి యూని వర్సిటీస్ ఆఫ్ యాక్ట్ 1991 నిబంధనలను అతిక్రమిం చి అక్ర మంగా చేపట్టిన 10వ ప్రణాళిక అసిస్టె ంట్ ప్రొఫెసర్ పోస్టుల క్రమబద్ధీకరణ, 21 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టు లను రద్దు చేసి జీఓ నెంబర్ 203ను సమగ్రంగా అమలు చేయాలని విద్యా ర్థి సంఘాల ఐక్య కార్యచరణ కమిటీ ఆధ్వర్యంలో ఎఐఎస్ ఎఫ్ జిల్లా నాయకులు రమణయ్య, టిఎన్ఎస్ ఎఫ్ ఎస్కెయూ అధ్యక్షులు సురేంద్రలు బుధ వారం రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతకు వినతిపత్రం అందించి కోరారు.

# పంచాయితీ రాజ్ శాఖ మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన తోట ఓబులేసు

శింగనమల, ఆగస్టు 21 ప్రభాతవార్త

పంచాయితీల అభివృద్ధికై నిధులు విడుదల చేసిన రాష్ట్ర పంచాయితీ రాజ్‌శాఖ మంత్రి పవన్ కళ్యాణ్‌కు జనసేన పార్టీ మండల కన్వీనర్ తోట ఓబులేసు కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ గత ప్రభుత్వ హయాంలో ఒక గ్రామ సభ కూడా నిర్వహిం చకుండా పంచాయితీ వ్యవస్థను నిర్వీర్యం చేసిందని, నేడు రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబా బునాయుడు పంచాయితీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాన్ 15వ ఆర్థిక సంఘం నిధులను 1452 కోట్లను విడుదల చేసి గ్రామాల అభివృద్ధికి చేయూతనివ్వడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కు, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీకి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




# వర్షానికి కుప్పకూలిన సచివాలయం


కూలిన ఉల్లికల్లు సచివాలయ భవనం

శింగనమల, ఆగస్టు 21 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఉల్లికల్లు గ్రామ సచివాలయం మంగళ వారం రాత్రికురిసిన వర్షాలకు తెల్లవారు జామున కుప్ప కూలింది. అయితే ప్రమాదం జరిగిన సమయంలో ఎవరూ లేక పోవడంతో అటు సచి వాలయ సిబ్బంది, గ్రామస్తులు ఊ పిరి పీల్చుకున్నారు. ఒకే భవనంలోనే సచివాలయ విధు లు, రైతు సేవా కేంద్రం సేవలు, హెల్త్ క్లీనిక్ సేవలు ప్రజలకు అందిస్తుండేవారు. అయితే ఉన్నట్లుండి కూలిపోవడంతో ప్రజలు, గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

**అభివృద్ధికి ఆమడ దూరంలో ఉల్లికల్లు :** చాగల్లు రిజర్వాయర్ ముంపు గ్రామం కింద ఉల్లికల్లు గ్రామం ఎంపిక చేయడంతో ఉల్లికల్లు గ్రామం అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచింది. ఏ ప్రభుత్వ భవనం నిర్మించాలన్నా, ఏ రోడ్లు నిర్మించాలన్నా, ఉల్లికల్లు గ్రామం మొత్తం ముంపు గ్రామం కింద ఉండటంతో ప్రభుత్వం నిధులు నిలిపివే సిందని, అటు ప్రభుత్వం ముంపు గ్రామస్తులకు నిధులు విడుదల చేయక, అటు గ్రామాభివృద్ధికి ప్రభుత్వం నిధులు విడుదల చేయక తీవ్రంగా నష్టపోతు న్నామని గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వం నుంచి టాయిలెట్స్ నిర్మించుకునేందుకు కూడా అవకాశం లేకుండా పోయిందని ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు స్పందించి తమ గ్రామానికి వెంటనే ముంపు పరిహారం అందించాలని వారు కోరుతున్నారు.

# స్థానిక సమస్యలకు నిధులు విడుదల పట్ల హర్షం వ్యక్తం చేసిన దేగల


దేగల కృష్ణమూర్తి

శింగనమల, ఆగస్టు 21 ప్రభాతవార్త

ఆర్థిక సంఘం నిధులను 1452 కోట్లు విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పరిధిలోని స్థానిక సంస్థలకు 998 కోట్లు, అర్బన్ పరిధిలో 454 కోట్లు విడుదల చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు గ్రామీణ పంచాయితీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్‌కు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కు, పంచాయితీ రాజ్ ఛాంబర్ జాతీయ అధ్యక్షులు వైవి.రాజేంద్ర ప్రసాద్‌కు, శింగనమల ఎమ్మెల్యే బండారు రశావణిశ్రీకి పంచాయితీ రాజ్ ఛాంబర్ కార్యనిర్వహక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థలకు నిధులు విడుదల చేసినందుకు ఆయన హర్షం వ్యక్తం చేశారు.

# పార్టీ మీ సేవల్ని ఎప్పటికీ గుర్తుంచుకుంటుంది.. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

## - రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీసేలా జగన్ మాట్లాడుతున్నారు.. మనమే తిప్పి కొట్టాలి



పార్టీ నేతలను సన్మానిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం అర్బన్, ఆగస్టు 21 ప్రభాతవార్త

జగన్ ఓటమిని జీర్ణించుకోలేక రాష్ట్ర ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా వ్యవహరిస్తున్నారని దీనిని తిప్పికొట్టాల్సిన బాధ్యత ప్రతి టిడిపి నాయకుడిపై ఉందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. గత ఐదేళ్లలో పార్టీ కోసం సైనికులుగా పని చేసిన నాయకులను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఘనంగా సత్కరించారు. అర్బన్ టిడిపి కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాన్ని, టిడిపి మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లడమే కాకుండా అధికార పార్టీ ఒత్తిళ్లను ఎదుర్కొన్న వారికి ముందుగా సన్మానించారు. వీరిలో దాడి రమేష్ బాబు, కమ్మూరి సికిందర్, యల్లపు నాగేంద్ర, గంగవరం అంజి ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ఐదేళ్ల పాలనలో మన టిడిపి యాప్ ద్వారా తెలుగుదేశం పార్టీ కంటెంట్‌ను ప్రజలు విస్తృతస్థాయిలో షేర్ చేసి టాప్ పెర్ఫార్మెన్స్ ఇచ్చారని సన్మానించినట్లు తెలిపారు. కేసుల్ని సైతం ఎదుర్కొని వీరి పార్టీ కోసం చేశారన్నారు. యువగళం పాదయాత్ర మొదలు గత ఎన్నికల్లోని కూటమి అద్భుత విజయం సాధించే వరకు, అనేక రకాలుగా పార్టీకి అండగా నిలిచారన్నారు. వైసీపీ ప్రభుత్వం ఎన్ని విధాలుగా మిమ్మల్ని కట్టడి చేయాలని చూసినా, కేసులు పెట్టినా లెక్క చేయకుండా నిజాన్ని నిర్భయంగా ప్రజల్లోకి తీసుకెళ్లారన్నారు. అలాగే భవిష్యత్తులో కూడా మన టిడిపి యాప్‌ను మరింత ప్రజలకు చేరువ చేయాలన్నారు. జగన్ ఓడిఎ యా రన్న అక్కసుతో రాష్ట్ర ప్రతిష్ట మసకబార్చేలా వ్యవహరిస్తున్నారని, దీనిని తిప్పి కొట్టాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. పార్టీ కోసం కష్టపడిన వారిని అధిష్ఠానం ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని, భవిష్యత్తులో తగిన గుర్తింపు కూడా ఇస్తుందని ఎమ్మెల్యే తెలిపారు.

# వైద్య సిబ్బందికి రక్షణ కల్పించలేని ప్రభుత్వాలు సిగ్గుపడాలి

## - దేశ వ్యాప్తంగా వైద్య సిబ్బంది రక్షణకు సమగ్ర చట్టం చేయాలి - సిఐటియు జిల్లా కమిటీ నేతల డిమాండ్ - ర్యాలీలో క్యాండిల్ పట్టుకొని నిరసన





నిరసన వ్యక్తం చేస్తున్న సిఐటియు జిల్లా కమిటీ నేతలు

అనంతపురం, ఆగస్టు 21 ప్రభాతవార్త బ్యూరో

కలకత్తా ఆర్జికార్ ఆసుపత్రి వైద్య విద్యార్థినిపై అత్యా చార ం, హత్య చేసిన నింధితులను కఠినంగా శిక్షించాలని కోరుతూ బుదవారం సాయంత్రం సిఐటియు ఆధ్వర్యంలో అనం తపురం జిల్లా పరిషత్ కార్యాలయం నుంచి క్యాండిల్స్ వెలిగించి పట్టుకొని ర్యాలీగా ప్రభుత్వాసుపత్రి వద్దకు చేరుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దేశ వ్యాప్తంగా వైద్య సిబ్బంది రక్షణకు సమగ్రచట్టం చేయాలని, అత్యాచార నింధితులను కాపా డాలనుకే వారికి కఠిన కారాగార శిక్ష విధిం చాలని, దేశంలో అన్ని స్థాయిల్లో లైంగిక వేదింపులు నిరోధక కమిటీలు ఏర్పాటు చేయాలని నినాదాలు ఇచ్చారు. నిరసన ర్యాలీని ఉద్దేశిస్తూ సిఐటి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ.. బెంగాల్‌ప్రభుత్వం నింధితు లను రక్షించేందుకు ప్రయత్ని స్తున్న విషయాన్ని సుప్రీం కోర్టుప్రశ్నలలో స్పష్టమైందని తెలిపారు. ఆసు పత్రిలో జరుగుతున్న ఘోరాలు బయటికి రాకూడదనే ఉద్దేశ్య పూర్వకంగానే వైద్య విద్యార్థిని హతమార్చడం కోసం అత్యాచారంచేశారని అనుమానం వ్యక్తం చేశారు. పశ్చిమ బెంగాల్‌లో మహిళా ముఖ్యమంత్రి ఉన్నచోటే ఇలాంటి ఘోరాలు జరుగుతుంటే దేశ వ్యాప్తంగా ఏరకంగా ఉందో ప్రజల ందరూ అసహి ్ంచుకునే పరిస్థితి నేడు ఉందన్నారు. ఆసుపత్రిపై ముక దాడి ని ప్రోత్స హించిన రాజకీయ నాయకులను, దాడి చేసిన వారిని తక్షణం అరెస్టు చయాలని డిమాండ్ చేశ్వారు. నిర్భయ ఘటన తర్వాత కూడా వేలమంది మహిళలపై అత్యాచారాలు కొనసాగుతున్నాయని ఈ ఘటనలకు పురుషాధిక్యత కలిగిన భావజాలం కారణంగా నిలుస్తుందని, మహిళలు ఇంటికే పరిమితం అవ్వాలి, ఇలాంటి బట్టలు ఎందుకు వేసుకో వాలి, ఆ టైంకి అక్కడ ఎందుకు ఉండాలి అనే ప్రశ్నలు విధించే వారందరిదీ అత్యాచార నింధితుల మనస్తత్వాలతో సరిపోలు తుందని తెలిపారు. బిల్ కేస్ భాను కేసులో అత్యాచార నింధితుల మనస్తత్వాలతో సరిపోలుతుందని తెలిపారు. బిల్ కేసు భాను కేసులో అత్యాచార నింధితు లను విడుదలచేసి సన్మానించిన ఘనత బిజెపి నాయకులకే చెందు తుందని, దేశానికి వన్నె తెచ్చిన రెజ్లర్లపై లైంగిక వేదింపులకు పాల్పడిందికూడా బిజెపి నాయకులేనని గుర్తు చేశారు. సుప్రీం కోర్టు ఎన్ని చట్టాలు చేసినా అమలు చేసే రాజకీయ నాయకుల మెద ళ్లలో విషపూరిత ఆలోచనలు ఉన్నప్పుడు ఇలాంటి ఘటనలు నిత్యకృత్యంగా మారుతాయని, అత్యాచార రహిత భారతదేశాన్ని సాధించాలంటే పురుషాధిక్య మతోన్మాద భావజాలంపై నిత్య పోరాటాలు చేయాల్సిన ఆవశ్యకత ఉందని తెలిపారు. ఈ కార్యక్రమ ంలో సిఐటియు జిల్లా అధ్యక్షురాలు ఎం.నాగమణి, జిల్లా కోశాధికారి గోపాలు, మన్నెల రామాంజినేయులు, మున్సిపల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నాగభూషణం, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు సూర్యనారాయణ, అంగన్ వాడీ యూనియన్ జిల్లాప్రధాన కార్యదర్శి రమాదేవి, సిఐటియు నగర కార్యదర ్శి వెంకటనారాయణ, యుపిఎస్ జిల్లా అధ్యక్షులు వెంకటేషు, మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఏటి ఎం నాగరాజ్, నగర అధ్యక్ష, కార్యదర్శులు ఎర్రిస్వామి, తిరుమలేష్, ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు శ్రీనివాసులు అంగన్‌వాడీ వర్కర్స్ అనసూయ, గౌసియా తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ విరక్తిగవి మఠం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో న్యాక్ బృందం పర్యటన



కళాశాలలో వివిధ విభాలలో రికార్డులను న్యాక్ బృందం పరిశీలిస్తున్న దృశ్యం



పూర్వవిద్యార్థులు, తల్లి తండ్రులతీలో న్యాక్ సభ్యులు



లంబాడీ నృత్యం ప్రదర్శిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం, అగస్టు 21 ప్రభాతవార్త

స్థానిక శ్రీ విరక్తిగవి మఠం ప్రభుత్వ డిగ్రీ కళాశాలను బు ధవారం న్యాక్ బృందం( నేష నల్ అసెస్‌మెంట్ అక్రిడే షన్ కౌన్సిల్) పరిశీలించింది. ఉన్నత విద్యా సంస్థల్లోని విద్యా ప్రమాణాలను మదింపు చేసిచ, కళాశాలకు గ్రేడింగ్ నిర్ణయించే న్యాక్ బృందంలో చైర్ పర్సన్‌గా అచార్య లింబాద్రి, మెంబర్ కో-ఆర్డినేటర్‌గా అచార్య బుడిన్ గోగాయి,అచార్య శ్రీప్రభుచప్కే తదితరులు పాల్గొన్నారు.డిగ్రీ కళాశాల పరిశీలనలో భాగంగా కళాశాల అధ్యాపకులు తయారు చేసిన ఐదు సంవత్సరాల రికార్డులను పవర్ ప్రజెంటేషన్ ద్వారా పరిశీలించారు.

కళాశాల పూర్వ, ప్రస్తుత విద్యార్థులు, తల్లితండ్రులతో సమావేశాన్ని నిర్వహించి పలు అంశాలను అడిగి తెలుసు కున్నారు.ఈ సందర్భంగా సిపిడిసి సభ్యులు మల్లికార్జున,దేశం శ్రీనివాసరెడ్డి, చల్లా కిశోర్‌కుమార్‌లు న్యాక్ బృందంతో మాట్లాడుతూ కళాశాల ఏర్పాటుకు జరిగిన కృషి,విద్యతో పాటు సమకాలీన అంశాలతో విద్యార్థుల్లో అవగాహన, చైతన్యం తీసుకువచ్చేందుకు జరి గిన కృషిని వివరించారు.పూర్వ విద్యార్థులు తహసిల్దార్ శ్రీవాణి, ఉపాధ్యా యుడు పోతిరెడ్డి, తదితరులు మాట్లాడుతూ డిగ్రీ కళాశాలలో తాము అభ్యసి ంచిన విద్య జీవితంలో రాణించేందుకు ఎలా ఉపయోగపడిందో వివరించా రు.బి.కాం చదువుతున్న చంద్రిక,నేహ కామర్స్ ద్వారా ఉద్యోగాలు పొందే అవకాశం ఉన్నట్లు బృందానికి వివరించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ జయరామిరెడ్డి అధ్వర్యంలో నిర్వహించిన విద్యార్థుల సాంస్కృ తిక కార్యక్ర మాలు,సాంప్రదాయ నృత్యాలు అలరించాయి. లంబాడిల డాన్సు విశేషంగా అకట్టుకుంది. ఈ కార్యక్రమంలో న్యాక్ కో-ఆర్డినేటర్ సూర్యనాగిరెడ్డి పూర్వ విద్యార్థిగా ఉండి కళాశాలలోనే అర్ధశాస్త్ర అధ్యాపకుడు డాక్టర్.శ్రీధర్ కోనంకి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా అదనపు ఎస్పీగా డివి.రమణమూర్తి(అడ్మిన్) బాధ్యతల స్వీకరణ



బాధ్యతలు స్వీకరిస్తున్న అదనపు ఎస్పీ డివి.రమణ మూర్తి

అనంతపురం, ఆగస్టు 21 ప్రభాతవార్త ప్రతినిధి

అనంతపురంజిల్లా అదనపు ఎస్పీగా డివి.రమణ మూర్తి బుధశారం తన ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఆ తర్వాత సిఐ, డిఎస్పీగా పదోన్నతి పొందారు. కర్నూలు స్పెషల్ బ్రాంచి డిఎస్పీగా పని చేశారు. అదనపు ఎస్పీగా పదోన్నతి పొంది అనంతపురం పిటిసి అక్కడి నుంచి సాధారణ బదిలీలలో భాగంగా జిల్లా పోలీసు శాఖ అడ్మిన్ బదిలీ అయ్యి బాధ్యతలు చేపట్టారు. అనంతపురం రేంజ్ డిఐజి, జిల్లా ఎస్పీల ఆదేశాల మేరకు జిల్లా పోలీసు సిబ్బందిని సమన్వయం చేసుకుని ముందుకెళ్తానని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా అదనపుఎస్పీ డివి.రమణమూర్తిని పలువురు పోలీసులు మర్యాద పూర్వకంగా కలిశారు. బదిలీపై వెళ్తున్న అదనపు ఎస్పీలు ఆర్ విజయ్‌భాస్కర్‌రెడ్డి, జి.రామకృష్ణలు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. సిఐలు ధరణి కిషోర్, ఇస్మాయిల్, ప్రతాప్‌రెడ్డి, ఆర్ఐలు కె. రాముడు, మధు, జిల్లా పోలీసు కార్యాల య ం ఏఓ శంకర్, లీగల్ అడ్వైజర్ విష్ణు వర్ధన్‌రెడ్డి, డిపిఓ సూపరింటెండెంట్లు ప్రసాద్, సావవిత్రమ్మ, సిబ్బంది తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలి యజేశారు.

# జిల్లాలో ట్యాంకులు నింపడంపై ప్రణాళికలు చేయాలి

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్



హాజరైన అధికారులు

అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 21 ప్రభాతవార్త

జిల్లాలో ట్యాంకులను నింపడంపై వెంటనే కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో హెచ్ఎల్‌సి, హెచ్ఎన్ఎస్ఎస్, మైనర్ ఇరిగేషన శాఖల పరిధిలో వున్న ట్యాం కులను నింపడం కోసం కార్యాచరణ ప్రణాళికపై ఆయాశాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ హెచ్ఎల్‌సి, హెచ్ఎన్ఎస్ఎస్, మైనర్ ఇరిగేషన్ శాఖల పరి ధిలో వున్న ట్యాంకులను ఎప్పటికలోగా నింపుతారు, వర్షపాతం ఇతర వివ రాలకు సంబంధించి కార్యాచరణ ప్రణాళిక అందించాలన్నారు. మైనర్ ఇరిగేషన్ పరిధిలో 301 ట్యాంకలు వుండగా వాటికి సంబంధించన ప్రత్యేక మ్యాప్‌ను సిద్ధం చేయాలని, అందులో హెచ్ఎల్‌సి, హెచ్ఎన్ఎస్ఎస్ కెనా ల్స్, రిజర్వాయర్లు, నదుల వివరాలు, ఫారెస్ట్ బ్లాక్స్, తదితర వివరాలు పొందుపరచాలన్నారు. వేదవతి, హగి రినది ఒడ్డులో చెట్ల పెంపకం చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద ఏవైనా పనులు చేపట్టే అవకాశం వుంటే వాటిని చేసేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలియచేశారు. ఈ సమావేశంలో హెచ్ఎల్‌సి ఎస్ఇ రాజశేఖర్, హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఇ దేశ్‌నాయక్, మైనర్ ఇరిగేషన్ ఎస్ఇ విశ్వనాథరెడ్డి, స్పెషల్ డిప్యూటి కలెక్టర్ శిరీష, ఇఇలు స్వరూప్, ప్రతాప్, శ్రీనివాసులు, రమణారెడ్డి, అబ్దుస్‌షమీ, ఆయాశాఖల డిఇలు, తదితరులు పాల్గొన్నారు.

# పామిడిలో భారీ వర్షం జలదిగ్బందంలో మండలం

## - ఎక్కడికక్కడ కోతకు గురైన రహదారులు నిలిచిపోయిన రాకపోకలు - ఉధృతంగా పెన్నానది, మరువ పారుతున్న రామగిరి, అనుంపల్లి చెరువులు - గుమ్మనూరు ఈశ్వర్, ఆర్.ఆర్.రమేష్ ఆదేశాలతో యుద్ధప్రాతిపదికన పనులు





.కండ్లపల్లి, సోరకాయలపేట రహదారులు కోతకు గురైన దృశ్యాలు.



కాలనీలో ఉధృతంగా ప్రవ హిస్తున్న వర్షపునీటిని జేసిబితో దారి మళ్లిస్తున్న దృశ్యం



డ్రైనేజీ కాలువలో చెత్తాచెదారాన్ని తొలగిస్తున్న పారిశుద్ధ సిబ్బంది.



జలదిగ్బందంలోని కాలనీలో ప్రజ లకు అల్పాహారాన్ని అందిస్తున్న ఆర్.ఆర్.రమేష్ అనుచరులు

పామిడి, ఆగస్టు 21 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా బుధవారం వేకువజామున కురిసిన భారీ వర్షానికి అటు పట్టణం ఇటు గ్రామాల్లో జలదిగ్బందంలో చిక్కుకున్నాయి. వర్షపునీటి ప్రవాహానికి కండ్లపల్లి, సోరకాయలపేట రహదారులు కోతకు గురవ్వగా సోరకాయలపేట నుండి కండ్లపల్లి, ఎద్దులపల్లి,, అనుంపల్లి నుండి ఖాదరపేట, పి.కొండిపురం నుండి పామిడికి వెళ్ళే రహదారులపై వర్షనీరు నదీ తీరాలను తలపించే విధంగా ప్రవహిస్తుండటం కారణంగా రాకపోకలు పూర్తిగా నిలిచిపో యాయి.

పెన్నానది ఉధృతంగా ప్రవహిస్తుండగా రామగిరి, అనుంపల్లి చెరువులు నిండుకుండను తలపించేలా మరువపారుతూ జలకళను సంతరించుకున్నాయి. వర్షపునీరు ఉధృతంగా ప్రవహిస్తుండటం కారణంగా పట్టణంలోని ఏపీసీపీ డీసీఎల్ కార్యాలయం, ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం, నాగిరెడ్డి, చైతన్య, వెంగమనాయుడు, వి.కే.ఆదినారాయణ, నా యిబ్రాహ్మణ కాలనీలు జలమయం అయ్యాయి. డ్రైనేజీనీటితో వర్షపునీరు పొంగిపొర్లటంతో ఆయాప్రాంతాల ప్రజల అవస్థలు వర్ణనాతీతం. కురుస్తున్న భారీ వర్షానికి పామిడి జలదిగ్బ ందంలో చిక్కుకోవటంతో స్పందించిన గుం తకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జ యరాం తనయుడు పామిడి టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ వేకువ జాము నుండే గ్రామపంచాయతీ సిబ్బ ంది, పార్టీ శ్రేణులను సమన్వయం చేస్తూ సూర్యుడు ఉదయించేలోపు ప్ర జలకు ఇబ్బందులు తలెత్తకుండా ఉధృ తంగా ప్రవహిస్తున్న వర్షపునీటిని జేసి బిలతో దారి మళ్లించాలని దిశా నిర్దేశం చేస్తుండటం నీటమునిగిన ప్రాంతాల్లో పార్టీ నేత ఆర్.ఆర్.రమేష్ ఎక్కడి కక్కడ అ ల్పాహారాన్ని అందిస్తుండటంతో ప్రజలంతా వారిద్దరినీ అభినందనలతో ము ంచెత్తుతుండటం చర్చానీయాంశంగా మారింది. మండలంలో వివిధ గ్రా మాల్లో గ్రామీణ ఉపాది హామిప థకం కింద తవ్విన కుంటలు, చెక్ డ్యాంలు వర్షపునీటితో కళకళలాడాయి. ఇప్పటికే వర్షాలు కురవక భూగర్భ జలాలు అడు గంటిపోయి త్రాగునీటికి ఇబ్బందులు ప డుతున్న నేపద్యంలో ప్రస్తుతం మండలంలో కురిసిన భారీ వర్షాలకు పెన్నానది ఉధృతంగా ప్రవహిస్తుండటం ద్వార కొద్దివరకైనా భూగ ర్భజల నీటి మట్టం పెరిగే అవకాశముందని ప్రజలు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు అన్నివిధాల సౌకర్యాలను కల్పిస్తూ వారి అభ్యున్నతికి పాటు పడుతామని ప్రకటిస్తున్న గుమ్మనూరు ఈశ్వర్ అందుకనుగుణంగానే పార్టీ నేత ఆర్.ఆర్.రమేష్ ద్వార ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూనే అభివృద్ధి పనులను చేపడుతూ ఇదివరకూ ఏ ఎమ్మెల్యే కుమారుడు స్పందించని విధంగా గుమ్మనూరు ఈశ్వర్ ప్రత్యక్ష్యంగా పరోక్షంగా పర్యవేక్షిస్తూ ప్రజ లతో నేరుగా మాట్లాడుతుండటం శుభపరిణామం అని పలువురు వాఖ్యానిస్తున్నారు.

# భారత్ బంద్ నేపథ్యంలో జిల్లా ఎస్పీ ఆదేశాలతో పోలీసు పటిష్ట బందోబస్తు చర్యలు

## - ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా బందోబస్తు

## - ఆర్టిసి బస్టాండ్, రైల్వే స్టేషన్లు, రద్దీ ప్రాంతలు, కూడళ్లలో ప్రత్యేక పోలీసు బృందాల సంచరింపు






జిల్లా ఎస్పీ ఆదేశాలతో పోలీసు పటిష్ట బందోబస్తు చర్యలు



అనంతపురం, ఆగస్టు 21 ప్రభాతవార్త ప్రతినిధి

భారత్ బంద్ సందర్భంగా అనంతపురం జిల్లా వ్యాప్తంగా జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు.

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పునకు వ్యతిరేకంగా భారత్ బంద్‌కు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్య ంలో పోలీసులు అప్రమత్తమైన ప్రజలు అసౌకర్యానికి గురి కాకుండాచర్యలు చేపట్టారు. ఆర్టిసి బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, రద్దీ ప్రాంతాలు, కూడళ్లలో ప్రత్యేక పోలీసు బృందాలచే సంచరింపు చేపట్టారు.